జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :73 పేజీలు 8 వెల : 5 గురువారం 20 నవంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



## ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా

రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు

విశాఖ స్టీల్‌పై చంద్రబాబుకు అసహనం ఎందుకో

మీడియా సమావేశంలో

మండిపడ్డ వైకాపా నేత బొత్స

2లో..



# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు



2లో..

ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది.





2లో..

ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు.

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

### చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశం

అమరావతి: వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమిషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది. అధికారం అండతో మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధరించింది. అవినీతి నిరోధక,





- గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం
- సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి
- పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే.. నాడు పొత్తు పెట్టుకున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలి, ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనేది నా సంకల్పం. కృష్ణా, గోదావరితో పాటు అనేక నదులు ఉన్నాయి. నదుల అనుసంధానం ద్వారా అన్ని రిజర్వాయర్లలో నీళ్లు నింపగలిగితే.. ఒక ఏడాది వర్షం పడకపోయినా బ్యాలెన్స్ అవుతుంది. అన్ని చెరువులు నింపాలి, భూగర్భ జలాలు పెంచాలి.



2లో..

# నేడు బీహార్

## సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్

ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా

నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు

కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు.



2లో..

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం

మచిలీపట్నంలో ధాన్యం సేకరణను పరిశీలించిన మంత్రులు

4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు.

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం

జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



2లో..

వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.



2లో..

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు

ఎసిబి కోర్టు ముందు లొంగిపోవాలని

హైకోర్టు ఆదేశం

ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

# నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం



పాట్నా: బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఅం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్‌ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**



హైదరాబాద్: నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత మట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని మట్టడికి ప్రయత్నించారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు



మచిలీపట్నం: రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తు న్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం



కడప: వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు
తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో
రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం




అమరావతి: ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలిింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు



పుట్టపర్తి: సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్



హైదరాబాద్: పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ పక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు
చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి.

# ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా

విజయనగరం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్‌పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు
చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ఎ÷-లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు. మీరు చేసేది రాజ్యాంగ బద్ధమైన పాలన అనుకుంటున్నారా..?.. తాలిబన్ల పాలన అనుకుంటున్నారా..?.. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బాధేస్తుంది.. తప్పు చేస్తే శిక్షించండి.. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు.

# హిడ్మాను పట్టుకుని కాల్చారు

హైదరాబాద్: పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా
పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు.
ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం

**కర్నూల్ (ఉదయం న్యూస్)**



అర్బన్లో ఉన్న జేఎంజె(జీసస్ మేరి జోసఫ్)ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కర్నూలు నందుఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప ప్రాజెక్ట్ భాగంగా, ఐటీసీ వారి సహకారంతో అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నాటక రూపంలో నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం కి హెడ్మాస్టర్, మరియు ఏఎన్ఎం హాజరయ్యారు మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు.స్కూల్ హెడ్మాస్టర్ సలోమి విక్టర్ మరియు టీచర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి డిస్టిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ , ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది మరియు గ్లోబల్ ఐడి డెఫిషియన్సీ డిసార్డర్ పరంగా మాట్లాడినారు ఐజీడి సిబ్బంది కొండయ్య, హనుమంతు, కిరణ్ కుమార్, సుధాకర్, శాంతరాజు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రతి ఒక్కరు గ్రంథాలయం పై ఆసక్తి కనబరుచాలి గ్రంథాలయం అధికారిని మధులిన**

**కౌతాళం ఉదయం న్యూస్ ::**



58వ జాతీయ గ్రంథం వారోత్సవాలు సందర్భంగా కౌతాళం గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. వారోత్సవాలలో మహిళ దినోత్సవం భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 14 తేదీ నుంచి 20 తేది వరకు వారోత్సవాలు జరుపుకుంటున్నామని గ్రంథాలయ అధికారిని మధులిన తెలిపారు. ఈ వారోత్సవాలు సందర్భంగా శు క్రవారం బాలల దినోత్సవం అట పోటీలు. చిన్నారి సంగీత పోటీలు శనివారం మాదకద్రవ్యాలు పుస్తక పటం గురించి అవగాహన పిల్లలకు కల్పించామని ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల వ్యాసం మరియు వారి అడుగుజాడల్లో నడవాలని వారిని స్మరించడం అవగాహనా సోమవారం స్వతంత్ర సమరయోధుల వారి ప్రసంగం మరియు వారి గురించి వ్యాస రచనలు నిర్వహించమని మంగళవారం స్వాతంత్ర సమరయోధుల చిత్రలేఖనం వ్యాస రచనలు మరియు క్విజ్ క్రీడా పోటీలు బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సాధికారత చర్యలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.గెలిచిన వారికి బహుమతులు అందించారు.

# బద్వేల్ పురపాలక సంఘంలో స్మశాన వాటికలలో మౌలిక వసతులు శూన్యం.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు రోడ్డులోని హిందూ స్మశాన వాటికను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘం దినదినాభివృద్ధి చెందుతూ కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్టు బద్వేలు బస్తీగా రూపాంతరం చెందుతూ పట్టణంలో నివసిస్తూన్న ప్రజలు నానాటికి పెరుగుతున్నప్పటికీ జనాభాకు అనుగుణంగా పురపాలక సంఘ పరిధిలో స్మశాన వాటికలు లేవని, ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికల పరిస్థితి కూడా చాలా దీనావస్థలో ఉందని, స్మశానవాటికలలో కనీస మౌలిక వసతులు కూడా లేవని, చనిపోయిన వ్యక్తి చివరి మజిలీకి కూడా బంధువులు అనేక అవస్థలు పడి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందని, మున్సిపాలిటీ పరిధిలో ఏ స్మశాన వాటికలో కూడా కర్మకాండలు నిర్వహించుకొనుటకు,

స్నానాలు చేయుటకు సరైన వసతి లేదని, అన్ని స్మశాన వాటికలు కంపచెట్లతో నిండి భయంకర స్థితిలో ఉన్నాయని, నెల్లూరు రోడ్డు స్మశాన వాటిక ఈ మధ్య కురిసిన వర్షాలకు పూర్తిగా నీటితో నిండిపోవడంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించుకొనుటకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, పురపాలక సంఘ పరిధిలో స్మశానవాటికలలో మౌలిక వసతులు శూన్యమని, స్మశాన వాటికల అభివృద్ధిని మున్సిపల్ అధికార పాలకవర్గాలు పూర్తిగా విస్మరించారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్మశాన వాటికల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు శాశ్వతమైన చర్యలను చేపట్టాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, కార్యదర్శి షేక్ ఆదిల్, రూరల్ కార్యదర్శి ఎం. ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ప్రవీణ్ కుమార్, సి. సుధాకర్, పట్టణ నాయకులు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బెలగల్ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి,,,(సిపిఎం)

**ఉదయం న్యూస్. సి.బెళగల్ నవంబర్ 19**



బెలగల్ మండల అభివృద్ధి కొరకు మండలంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మహిళలకు మరుగుదొడ్లు, మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని బెలగల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జీపు జాత బేలగల్ లో ప్రారంభించడం జరిగింది, జీపు జాత బెలగల నుండి, చెరువు పల్లె, సంఘాల, తిమ్మం దొడ్డి, గుండ్రేవుల, రంగాపురం, పల్దొడ్డి, ముదుమాల, ఈర్లదిన్నె, కే సింగవరం, కొత్తకోట, పొలకల్ వరకు సాగింది,, ఈ జీపు జాత కార్యక్రమంబేలగల్ సిపిఎం నాయకులు ఖాజా హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగాసిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే ,మోహన్ మాట్లాడుతూ....దశాబ్దాల కాలం నుండి సి బెలగల్ మండలాన్ని పాలకులు అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని, మండలంలో అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని, ప్రభుత్వాలు పాలకులు మారిన బేలగల్ మండలాన్ని అభివృద్ధి చేయడానికి పాలకులకు చేతులు రావడంలేదని, బెలగల్ లో 40 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు గుంతలమయం కావడం రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ అనేక దఫాలు పోరాటాలు చేసిందని, పోరాట ఫలితంగానే నేడు రోడ్డు నిర్మాణం చేపట్టారని కానీ ప్రస్తుతం వేస్తున్న రోడ్డును 23 అడుగుల నుంచి నలభై అడుగులకు విస్తరించకుండా కేవలం 20 అడుగులకు మాత్రమే వేస్తున్నారని, దీనివల్ల ప్రయాణికుల రద్దీ ఇంక మరింత పెరుగుతుందని, బేలగల్ బస్టాండ్లో మహిళలకు మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండులో మహిళల కోసం మరుగుదొడ్లు లేకపోవడం దురదృష్టకరమని వెంటనే మహిళల కోసం మరుగుదొడ్లను నిర్మించాలని, పోలకల్ నుండి బెలగల్ మీదుగా ఎమ్మిగనూరు వరకు డబల్ లైన్ రోడ్డును వేయాలని, గుండ్రేవుల రిజర్వాయర్ ను వెంటనే నిర్మించి మండలంలోని రైతులకు ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలని, అలాగే బెలగల్ లోఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల కు అభివృద్ధి చేయాలని, ఇలా అనేక రకాల సమస్యలు మండలంలో నెలకొనే ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా పాలకులు చొరవ చూపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, బెలగల్ మండలంలోని సమస్యల ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రేపు 20వ తేదీన బెలగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, అక్బర్, సుంకన్న, వెంకన్న, సంటి, మాబు, నాగేష్, సిఐటియు నాయకులు వెంకట్, చంద్ర శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు,,

# అన్నమయ్య జిల్లాకు ఉత్తమ జాతీయ జలశక్తి అవార్డు.

**అన్నమయ్య జిల్లాకు ఉత్తమ జాతీయ జలశక్తి అవార్డు.**

**రాయచోటి, నవంబర్19: (ఉదయం ప్రతినిధి),**

అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ జలశక్తి అవార్డు దక్కింది. ఈ ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం న్యూఢిల్లీలో అందుకున్నారు. ఈ పురస్కారాన్ని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఆయన అందుకున్నారు.జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని జలవనరులు నదుల అభివృద్ధి తదితర అంశాలలో 2024 సంవత్సరానికి గాను 06వ జాతీయ జలశక్తి అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నీటిని సంరక్షించడం నీటిని సమర్థవంతంగా నిర్వహించడం నీటి ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ఉత్తమ నీటి వినియోగ పద్ధతులను అవలంబించడం తదితర కార్యక్రమాలు చేపట్టిన గ్రామపంచాయతీ జిల్లా మరియు రాష్ట్రాలకు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ జలశక్తి అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో దుబ్బిగానిపల్లి గ్రామపంచాయతీకి ప్రథమ స్థానం లభించింది. ఈనెల 18న మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవం లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్రపతి



ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్గా మరింత బాధ్యతను పెంచిందన్నారు. మదనపల్లి మండలం కొత్తవారిపల్లె పంచాయితీ దుబ్బిగానిపల్లి గ్రామం లో సుమారు 75 లక్షల రూపాయలతో వాటర్షెడ్ పనులు నిర్వహించారు 2024 డిసెంబర్లో కేంద్ర జల శక్తి బృందం సభ్యులు ఈ వాటర్షెడ్ పనులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఈ వాటర్ షెడ్ లో నిలువ అయ్యి భూగర్భ జలాలు పెరిగి సత్ఫలితాలను ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు మద్దతుధర 8110రూపాయలు చెల్లించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

స్లాట్ ద్వారా పత్తి కేవలం 7క్వింటాలు కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి.పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలి. పత్తి రైతులకు బాసటగా పోరుబాట చేపట్టిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ రాష్ట పార్టీ పిలుపు మేరకు పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పెద్దమందడి మండలం వేలుటూరు ఎస్.ఎస్.వి కాటన్ మిల్లు దగ్గర పత్తిరైతులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి రోడ్లు ఎక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 50లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని అకస్మాత్తుగా సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని దుయ్యబట్టారు. బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలకు చెరొక 8మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం లేకపోయిందని రైతులు మద్దతు ధరలేక,యూరియా దొరకక,బోనస్ లేక,రుణ మాఫీ కాక,కరెంట్ కోతలతో హరిగోస పడుతుంటే పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో 12క్వింటాలు కొనుగోలు చేస్తుంటే కాపస్ యాప్ ద్వారా తెలంగాణలో



7క్వింటాలు కొనడం ఏమిటని ప్రశ్నించారు.

సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లుల మధ్య సమన్వయం చేసి పత్తి కొనుగోలు ప్రారంభించాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కె.సి.ఆర్ హయాములో మద్దతు ధరతో రైతులు మహారాజులాగా బ్రతికితే కాంగ్రెస్ పార్టీ హయాములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా పత్తి నీ మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ జెడ్. పి.టి.సి రఘుపతి రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు వేణుయాదవ్ ,వనం.రాములు,ెక.మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,జితేందర్ రెడ్డి,పెద్దింటి. వెంకటేష్, దిలీప్ రెడ్డి,ఎద్దుల.సాయి కుమార్,తిరుపతి రెడ్డి,కుమార్ యాదవ్,వడ్డే. రమేష్,ఖాజా గోరి, స్టార్. రహీమ్,జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,హారీఫ్ పాషా, చిట్యాల.రాము,అంజి మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# BRSలో తేలు కుట్టిన దొంగలుఅవినీతి పరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత.




**ఉదయం న్యూస్ వనపర్తి.**

నోరు మెదుపని అవినీతి తిమింగలాలు.పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి పేరు మార్చుకోవడం సిగ్గుచేటు .%GO% లు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు.వనపర్తి లో రెండేళ్ల అభివృద్ధి పనులపై శ్వేతా పత్రంకు మేము సిద్ధం.పదేళ్ల మీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రంతో చర్చకు రండి.బహిరంగ సవాలు విసిరిన %MLA% మేఘారెడ్డి.%BRS% పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టిన ఇప్పటివరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం సిగ్గుచేటని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, %CMRF% చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఉక్కు మహిళ, భారత దేశపు తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఆమె జయంతి సందర్భంగా మనందరం ఇందిరా గాంధీ ఆశయ సాధనాల కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే పేర్కొన్నారుప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటినా ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.

పదేళ్ల %BRS% పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేసి కేవలం ఆట బొమ్మలుగా మార్చారని ఆయన అన్నారు.నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నిర్మించి ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనిని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కంటోన్మెంట్ ఎన్నికలైన జూబ్లీహిల్స్ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపొని.కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయనీ ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళల ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం , రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, విద్యార్థులకు 42 శాతం మెస్ చార్జీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు ఈ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తారని చెప్పానని నేటికీ అదే తరహాలో పనిచేస్తున్నానని ఎక్కడైనా ఏదైనా లోపం ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికిఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పథకాల అమలులో అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎక్కడైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య, శంకర్ నాయక్, తిరుపతయ్య గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## గరీబి హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం కృషిచేసిన గొప్ప ప్రధాని ఇందిరాగాంధీ:- సి.వి.కృష్ణారెడ్డి (గ్రంధాలయాధికారి)

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు(నవంబర్-19):- పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి విద్యార్థులు, పాఠకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భం గా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబీ హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరికం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆమె భారతదేశ జాతీయ కాంగ్రెస్ తొలి మహిళ అధ్యక్షురాలుగా పనిచేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీల అసమానతలు తగ్గించడానికి, అంటరానితనంను రూపుమాపడానికి చాలా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. మనమందరం కూడా ఆమె అడుగుజాడల్లో నడచి, ఆమె ఆశయ సాధన కోసం నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠకులు వీరన్న, పరమేష్, నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం.ఈనెల 20వ తేదీ.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గురువారం రోజున ఉదయం 10 గంటలకు, వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి . నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరవున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారుఈ సమావేశానికి జిల్లా సివిల్ సప్లై అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే మహిళా సంఘాల సభ్యురాలు, సంబంధిత అధికారులు.%dccb% అధ్యక్షులు, %Pacs% పరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, %జూఖుఎం% అధ్యక్షులు, సంబంధిత అధికారులు.రైస్ మిల్లుల యజమానులువరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ చేసే లారీ ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన వ్యక్తులు తప్పనిసగరిగా హాజర అవ్వాలని విజ్ఞప్తి.

ఇట్టి కార్యక్రమానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, NSUI సంఘం నాయకులు, %SC, ST, BC%, మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



%MLA% మేఘా రెడ్డి భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారుహరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నార.ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు.ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో అలరించిన చిన్నారులు

**ఝాన్సీ లక్ష్మీబాయి విరోచిత పోరాటాలను విద్యార్థులకు వివరించిన ఉపాధ్యాయులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పోరాట యోధురాలు వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను వివిధ పాఠశాలల యందు ఘనంగా నిర్వహించారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో గల నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా లక్ష్మీబాయి వేషధారణతో చిన్నారులు అలరించారు.అనంతరం ఉపాధ్యాయులు పోరాట యోధురాలు వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క విరోచిత పోరాటాలను, ధైర్య సాహసాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ఇమ్రాన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండల కేంద్రమైన తుగ్గలి లో గల సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణతో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుల పోరాటాలలో ఝాన్సీ లక్ష్మీబాయి ప్రముఖ పాత్ర పోషించిందని ఆయన తెలియజేశారు. ఆమె పుట్టినరోజును స్త్రీ శక్తి దివాస్ గా ప్రజల నిర్వహించుకుంటారని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆమె స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ.....

**ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి చట్టపరిధిలో వారి సమస్యలు పరిష్కరించాలి.....**
**పలు రికార్డులు పరిశీలన.... నేర చరిత్ర, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశాలు....**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నేడు నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు స్టేషన్ కు వచ్చిన బాధితులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని తక్షణమే చట్ట పరిదిలో పరిస్కరించేలా ఆదేశిస్తు పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్ పరిసరాలు,లాకప్ గదులు,రికార్డ్ రూమ్,డ్యూటి రోస్టర్, జనరల్ డైరీ,నేరస్తుల రికార్డులు,ప్రాపర్టీ రిజిస్టర్, ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ తో పలు కేసుల దస్త్రాలను పరిశీలించారు.అనంతరం రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలన్నారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,ఫింగర్ ప్రింట్ డివైజ్ లు ,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, రాతి బీట్ పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా స్టేషన్ పరిదిలోని వార్డులలో సంచరించి ప్రజలతో మాట్లాడి సమస్యలు

తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో %జ.జ% కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలపై ఆరా తీశారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని పోలీసు అదికారులను ఆదేశించారు.

## మినుములు పంపిణీ ఎన్నడో?

**రైతులు పంట మార్పిడి చేసుకునేలా అవగాహన ఎన్నడో ?**

**పత్తికొండ( ఉదయం న్యూస్)**



జిల్లాలో రైతులు పంట మార్పిడి చేసుకునేలా అవగాహన కల్పించాలని, అలాగే మూడు రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పత్తికొండ మండలంలో వ్యవసాయ అధికారులు ఎలాంటి అవగాహన చేయడం లేదు, అని పలు ఆరోపణలు వెలవెత్తుతున్నాయి, ఇప్పటికైనా సంబంధిత అధికారులుపంట మార్పిడి చేసుకునేలా అవగాహన కల్పించాలని, అలాగే మూడు రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పత్తికొండ మండలంలో ఖరీఫ్ సాధారణ సాగు 14 వేల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. అధిక వర్షాలు పడడంతో చాలా రైతులు నష్టపోయారని ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు బోరు ఉన్న పొలాలు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ మండలం కు 275 ప్యాకెట్లు 1100 కేజీలు మినుములు ,వచ్చినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## నల్లల మునిశేషిరెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి నివాళి



**నంద్యాల ప్రతిని ధి ఉదయం న్యూస్**

కౌలూరు గ్రామానికి చెందిన బైరెడ్డి వర్గం, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ తాలూకా అధ్యక్షులు, నల్లల మునిశేషి రెడ్డి( 96) ఆదివారం వయోభారంతో మృతి చెందారు. మునిశేషిరెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కౌలూరు గ్రామంకు చేరుకొని మునిశేషిరెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళు అర్పించిన, ఆయన కుటుంబ సభ్యులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి పరామర్శించి సంతాపం తెలిపి, సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొదటి తరం రాజకీయ నాయకులుగా, విలువలతో కూడిన రాజకీయాలు చేసి, ఆనాటి తాలూకా అధ్యక్షులుగా మునిశేషిరెడ్డి పనిచేశారని ఆయన సేవలు కొనియాడారు.

## తెలుగు గంగా, కే.సి.కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి:- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్

**నంద్యాల ప్రతిని ధి ఉదయం న్యూస్**



తెలుగు గంగ, కేసి కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు అధికారులు డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, వేంపెంట భానకచర్ల మధ్యలో నున్న నిప్పుల వాగు తవ్వకంలో అదే మాదిరిగా తెలుగు గంగ తవ్వకం లో తేలిన మట్టి రాయిని వెంపెంట దగ్గరలో వెలుగోడు రిజర్వాయర్ కాలువ వెంట డంపు చేస్తే ఆ మట్టిని బిలుకు రాయిని కొంతమంది కాంట్రాక్టర్లు రోడ్ల కని వెంచర్ల కని యదేచ్చగా వారి ట్రిప్పర్లు హిటాచీలు పెట్టి వేల క్యూబిక్ మీటర్లు తరలిస్తున్న తెలుగు గంగా అధికారులు కానీ కేసీ కెనాన్ అధికారులు కానీ ముడుపులు తీసుకొని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లు అక్రమంగా లక్షల రూపాయల మెటీరియల్ తీసుకుని సొమ్ము చేసుకుంటున్నా తెలుగుగంగ కేసీ కెనాల్ అధికారులకు ముడుపులు ముడుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నాం. వెంటనే పని ప్రదేశంలో ఉన్న టిప్పర్లను హిటాచిని సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి క్యూబిక్ మీటర్ కు కొంత చొప్పున కాంట్రాక్టలు ఇవ్వాలని ప్రతిపాదనలు ఉన్న అధికారులు ఆ ప్రతిపాదనలు గాలికి వదిలేసి సొంతంగా సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. వెంటనే ఈ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కి లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

## కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మనన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదిరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు.

సిద్ధాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కిరాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం

మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్దాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్లు భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్థానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

విశాఖపట్టణం: మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెళిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్

వాసు.. జాగరగొండ డివిజనల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి

ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది.

మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఎన్. సి. సి. యువతను దేశభక్తి వైపు నడిపిస్తుంది

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఎన్. సి. సి. యువతను దేశభక్తి వైపు నడిపిస్తోందని తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ గ్రూప్ కెప్టెన్, కమాండింగ్ ఆఫీసర్ ఆర్.జే. అత్రే అన్నారు. ఆయన యన్. సి. సి. లో భాగం గా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ , పీజీ (అటానమస్) కళాశాలను సందర్శించారు. ఎన్. సి. సి. లో శిక్షణను పొందే అవకాశం దొరకడం చాలా కష్టమని ఈ కళాశాల విద్యార్థులు ఈ విషయం లో ఉత్సాహం గా ఉండడం తనకు చాలా సంతోషం గా ఉందని ఆయన అన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎన్. సి. సి. శిక్షణను విద్యార్థులకు అందిస్తూ వారిని గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుతున్నందుకు కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఆయన కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ క్యాడిట్స్ ను పలకరించి ఎన్. సి. సి. వల్ల వారికి కలిగే ఉపయోగాలను వివరించారు. అలాగే శ్రీ రాచపుడి నాగభూషణం ప్రైవేట్ ఐటీఐ కళాశాలను సందర్శించి ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ ప్రాముఖ్యతను, అందులో చేరడం వల్ల ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయో వివరించారు.ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ లో సదవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ జూనియర్ వారెంట్ ఆఫీసర్, ట్రైనింగ్ ఇన్చార్జి వై.సంతోష్, కళాశాల పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ , కళాశాల ఎన్. సి. సి. లెఫ్టినెంట్ టి. బాల ఓబులేసు, తదితరులు పాల్గొనారు.

## దేశానికి రోల్ మోడల్ తెలంగాణ: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

డిజిటల్ పాలనలో దేశానికి రోల్ మోడల్గా తెలంగాణ ను నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెటా-మీసేవ భాగస్వా మ్యంతో రూపొందించిన మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్ ప్లాట్ఫామ్ను ఆయన బంజారాహిల్స్ తాజ్ కృష్ణాలో ప్రారంభించారు.
గవర్నెన్స్ అనేది ప్రజలను దూరంగా ఉంచే రాచరిక ధోరణి కాదని, ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సేవను వారి గృహాల ముందువరకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ దిశ శ్రీధర్ బాబు అన్నారు. గత బీఆర్ఎస్ పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నడిచిందని, ప్రజల భాగస్వామ్యంతో టెక్నాలజీ ఆధారిత గుడ్ గవర్నెన్స్ను అమలు చేస్తున్నామని తెలిపారు.టెక్నాలజీని కేవలం సాఫ్ట్వే ర్గా కాకుండా సమానత్వ సాధనంగా చూస్తున్నామని, రాష్ట్రంలోని చివరి వ్యక్తి వరకూ టెక్నాలజీ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏటా 10 లక్షల మంది యువతకు ఏఐ శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో తెలంగాణ ఇప్పటికే బెంచ్మార్క్గా నిలిచిందని మంత్రి వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారంగా తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసిన ప్రత్యేకత తెలంగాణదేనని అన్నారు. 38 శాఖలకు చెందిన 580కు పైగా పౌర సేవలను వాట్సాప్లో ఫింగర్టిప్స్పై అందుబాటులోకి తేవడంతో ఇతరరాష్ట్రాలు కూడా తెలంగాణ మోడల్ను అనుసరిస్తున్నాయని అన్నారు.జెన్ ఏఐ, మొబైల్ ఫస్ట్ అప్రోచ్తో పౌర సేవల డెలివరీలో తెలంగాణ కొత్త ప్రమాణాలకు నాంది పలికిందని మంత్రి తెలిపారు. త్వరలోనే తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా మీ సేవలను అందుబాటులోకి తేవడంతో పాటు, టైప్ చేయకుండా వాయిస్ కమాండ్తో సేవలు పొందే అవకాశం కూడా కల్పించనున్నట్లు చెప్పారు.

## పచ్ఛదనం పరిశుభ్రత జీవనశైలిలో భాగం కావాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




పచ్చదనం మరియు పరిశుభ్రత ప్రజల యొక్క జీవన శైలిలో భాగం కావాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనం నందు మూడు రోజులపాటు పచ్చదనం మరియు పరిశుభ్రత పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పచ్చదనం%-% పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవన శైలిలో భాగం కావాలని ఆయన తెలియజేశారు.చెట్లను పెంచడం,ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానివేయడం, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గ్రామాలలో మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. గ్రామాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఆయన తెలియజేశారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో మాలతి,సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం,మండల పంచాయతీ కార్యదర్శులు,మండల పరిధిలోని గల సర్పంచులు,ఉప సర్పంచులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబరు 19 :**




పిడుగురాళ్ల పట్టణం, కొండమోడులోని కోనంకి రోడ్డు నందు 2014 - 2019 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు హయాంలో మొత్తం 6000 టిడ్కో గృహలు సాంక్షన్ అవ్వగా, వాటిలో నిర్మించిన 2832 టిడ్కో గృహలను, గృహ నిర్మాణ అధికారులతో కలసి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ, లబ్ధిదారులకు త్వరలో నిర్మాణాలు పూర్తయిన టిడ్కో గృహలను అందజేస్తామని తెలిపారు. నిర్మాణాలు పూర్తి కానీ గృహలను త్వరగా పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్యే యరపతినేని అధికారులకు సూచించారు.

## హుజూరాబాద్ లో కేంద్ర మంత్రి బండి సజయ్ చేసిన ప్రసంగంలోని హైలైట్స్:

**హుజురాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బండి సంజయ్ నోటి నుండి హిందుత్వం ఆగిపోతే నా శ్వాస ఆగిపోయినట్లే.. హిందుత్వంతోనే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే వాతావరణం తీసుకొస్తాంజీహెచ్ఎంసీలో హిందుత్వంవల్లే 4 నుండి 48 సీట్లు గెలిచాం.ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మోదీ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా.మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?ఎన్నికలొస్తే..మసీదుల్లో ముస్లింలంతా ఒక్కటై ప్రతిజ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటేస్తున్నారు.12 శాతం ముస్లింలంతా ఒక్కటైతే తప్పు లేనిది 80 శాతం హిందువులంతా ఓటు బ్యాంకుగా మారితే తప్పేంది?
హిందుత్వ వాదంతోనే గడపగడపకూ తిరుగుతా. తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు నయాపైసా రాదు.

## వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు పోలీస్ శాఖ అండ షీటీమ్ సేవలను సద్వినియోగం చేసుకోండి డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



సైబర్ నేరాల నుండి కిడ్నాపింగ్ వరకు %-% ప్రతి మహిళకు రక్షణగా షీ టీంఅపాయం వచ్చినప్పుడు నిశ్శబ్దం కాదు %-% 100, 603923211 నంబర్లకు కాల్ చేయండి.వనపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్లో పోలీసుశాఖ అవగాహన కార్యక్రమం.
మంగళవారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్., ఆదేశాల మేరకు షీ టీం, భరోసా హెచ్ టి యు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం మహిళా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (%ుూఔ=ణజ%)లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్, ముఖ్యఅతిథిగా పాల్గొని షీ టీం, భరోసా సెంటర్, %AHTU (Anti Human Trafficking Unit%) విభాగాల కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా డిసి ఆర్బి డిఎస్పి మాట్లాడుతూ... "మహిళలు, బాలికలపై నేరాలను అరికట్టడమే కాదు %-% అవగాహన, ధైర్యం, చట్టపరమైన అవగాహన కల్పించడం కూడా పోలీస్ శాఖ యొక్క ముఖ్య భాద్యత. షీ టీం మహిళలపై జరిగే వేధింపులు, స్టాకింగ్, ఈవ్టీజింగ్, వేధింపుల వంటి నేరాలను అరికట్టడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగం. ఎవరికైనా సమస్య ఎదురైతే వెంటనే 100 లేదా షీ టీం నంబర్ 603923211కు కాల్ చేయాలి. ఏ సమస్య అయినా చిన్నదని భావించకండి. దయచేసి పోలీసులను సంప్రదించండి.సైబర్ క్రైమ్ల విషయంలో చాలా మంది తెలియక తప్పులు చేస్తారు. ఫేక్ ఐడీలు, మోసపూరిత లింకులు, బ్లాక్మెయిల్, మోర్ఫింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి ఘటనలు పెరుగుతున్నాయి. అందువల్ల వ్యక్తిగత వివరాలను ఆన్లైన్లో షేర్ చేయకండి. అనుమానాస్పదమైన ఏదైనా జరిగితే వెంటనే భరోసా సెంటర్ ఒక వన్ స్టాప్ సపోర్ట్ సెంటర్ %-% ఇందులో లీగల్ అసిస్టెన్స్, కౌన్సెలింగ్, మెడికల్ సేవలు, షెల్టర్ సహాయం లభిస్తాయి. మానవ క్రమ రవాణా, బాలికల భద్రత, గృహ హింస వంటి కేసుల్లో %ూుఖ%,
భరోసా సెంటర్ కీలక పాత్ర పోషిస్తాయి. మహిళల భద్రత ఒకరి పనికాదు %-% ఇది సమాజం మొత్తం బాధ్యత. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో ముందుకు వస్తే, నేరాలు తగ్గడమే కాదు, బాధితులకు న్యాయం అందించడంలో వేగం పెరుగుతుంది. భయం వద్దని ధైర్యంగా ఉండండి %-% పోలీసు శాఖ మీకోసం ఉందిని డిఎస్పి . తెలిపారు .ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై, అంజద్, షీ టీం సిబ్బంది, శ్రీనివాసులు, శ్రీశైలం చారి,యాదిరెడ్డి, భవిత, సతీష్, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నుండి యువతను కాపాడితేనే దేశం కాపాడినట్టు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఐపీఎస్.,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం. మాదకద్రవ్యాల రహిత భవిష్యత్తుకై సమాజం పటిష్ఠ సంకల్పం %-% వనపర్తిలో అవగాహన కార్యక్రమం.
డ్రగ్స్కు దూరంగా ఉండండి మీ కలలను రక్షించుకోండి! మీ ప్రతిభ దేశానికి అవసరం.యువతను రక్షించడం సామాజిక బాధ్యత ఎస్పీ. వైద్య విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ.కళాబృందం కళాకారుల ఆటపాటలతో అవగాహనా.వనపర్తి డ్రగ్స్ రహిత జిల్లా కావడం మా లక్ష్యం మాత్రమే కాదు మా ప్రమాణం. ప్రజలు, పోలీసులు, వైద్యులు, శిశు సంక్షేమ శాఖ కలిసి పనిచేస్తే అసాధ్యం అనేదే లేదని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., అన్నారు. మంగళవారం రోజు భారత్ కార్యక్రమంలో భాగంగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు.అనంతరం వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీసు అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ జీవితాన్ని నిర్మించవచ్చు లేదా నాశనం చేయవచ్చు. మాదకద్రవ్యాలు మీ ధైర్యాన్ని, మీ ప్రతిభను, మీ కలలను నాశనం చేస్తాయి. ఒక్క క్షణం ఉత్సాహం కోసం తీసుకునే తప్పు నిర్ణయం మీ జీవితం మొత్తం పాడుచేయగలదు.మీరు మా దేశం యొక్క శక్తి%ొ% మీకున్న సామర్థ్యం అపారం. మీ చుట్టూ ఎవరైనా మిమ్మల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినా ధైర్యంగా 'నో' చెప్పండి. డ్రగ్స్ అంటే ఫ్యాషన్ కాదు%ొ% అది మాయ. అది విజయానికి వ్యతిరేకం.
సరైన దారి, సత్సంగం, ఆరోగ్యకరమైన ఆలోచనలు, క్రమశిక్షణ ఇవే మీ స్నేహితులు కావాలని. ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి గ్రామం %ఙ% పట్టణం ఈ యుద్ధంలో ముందుండాలని మాదకద్రవ్యాలు ఒక వ్యక్తినే కాదు ఒక కుటుంబాన్ని, ఒక భవిష్యత్తును, ఒక సమాజాన్ని నాశనం చేస్తాయి. వాటిని నిర్మూలించడానికి చట్టం మాత్రమే కాదు%ొ% అవగాహన, ప్రేరణ, మరియు యువతలో స్వీయ నియంత్రణ కీలకం."పోలీసు శాఖగా మా బాధ్యత చట్టం అమలు చేయడం మాత్రమే కాదు%ొ% భవిష్యత్ తరాలను రక్షించడం కూడా. ప్రతి యువకుడు వ్యసనాల బానిస కాకుండా విజ్ఞాన దీపం కావాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి ప్రభుత్వ వైద్యకాల ప్రిన్సిపాల్,డా "మల్లికార్జున్, వనపర్తి జిల్లా సంక్షేమ అధికారి, డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు,, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, కలెక్టర్ కార్యాలయం కళాబృందం సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికైనా చెబితే ఇంకా నీచంగా వంట చేస్తాం!

**విద్యార్థుల కడుపు కొడుతున్న వంట ఏజెన్సీ అధికారుల పర్యవేక్షణ లోపం..**

**ఉత్తేజిత న్యూస్ సి బెళగల్ నవంబర్ 19**



ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని వంట నిర్వాహకులు నీరుగారు స్తున్నారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశం పాఠశాలకు వెళ్లే విద్యార్థిని,విద్యార్థులకు నాణ్యమైన పోషకాలు కలిగిన ఆహారం అందించడమే.అంతేకాకుండా భోజనంతోపాటు గుడ్లు,రాగి జావా, పాయసం,పులిహోర,చిక్కి వంటి నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలి.కానీ వంట నిర్వాహకులు మాత్రం వారికి నచ్చిన విధంగా అరకొరగా భోజనం ఏర్పాటు చేస్తూ, విద్యార్థినీ,విద్యార్థుల కడుపు కొడుతున్నారు.వివరాల్లోకి వెళితే, సి.బెళగల్ మండల పరిధిలోని బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 270 మంది విద్యార్థిని,విద్యార్థులు చదువుకుంటున్నారు.కానీ అక్కడ విద్యార్థులకు మాత్రం మధ్యాహ్న భోజన నిర్వాహకులు చాలీచాలని (నాణ్యతలేని) భోజనంతో కడుపు నింపుతున్నారు. ఉడికి ఉడకని అన్నం మరియు నీళ్ల సాంబారే విద్యార్థులకు అందిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన విద్యార్థులను తీవ్ర పదజాలంతో దూషించడమే గాక, మీరు భోజనం గూర్చి ఎవరికైనా చెబితే మేము ఇంతకన్నా హీనంగా (నీచంగా)భోజనం వండి పెడతామని, విద్యార్థినీ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.అలాగే గడువు అయిపోయిన చిక్కిలను విద్యార్థులకు అందిస్తున్నట్లు విద్యార్థులు మీడియా ముందు వాపోయారు.దీనిని బట్టి చూస్తే అధికారుల పర్యవేక్షణ లోపం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.సదరు ఘటనపై విద్యాశాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

## విజయానంద్కు కొనసాగింపు...!



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ నెలాఖరుకు రిటైర్ కాబోతున్నారు. అయితే..ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ సాయి ప్రసాద్ను నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబోతున్నారని అత్యున్నత వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అధికార కూటమిలో ప్రధాన పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ కూడా ఆయనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించాలనే భావనతో ఉంది. ఆ పార్టీని సమర్థించే ప్రధాన సామాజికవర్గం కూడా తమ సామాజికవర్గానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి ఇప్పటి వరకూ దక్కలేదని, ఇప్పుడు ఆ అవకాశం వచ్చిందని ఇప్పుడు సాయిప్రసాద్ను సిఎస్గా నియమించాలని గట్టిగా కోరుతోంది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఒత్తిడి తెస్తోంది. వాస్తవానికి విజయానంద్ కంటే ముందుగానే సాయిప్రసాద్కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వాలని అప్పట్లో ఈ సామాజికవర్గం చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చినా బీసీ వర్గానికి చెందిన విజయానంద్కే చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే..అప్పట్లో విజయానంద్ తరువాత సాయిప్రసాద్కు అవకాశం ఇస్తానని చంద్రబాబు ఆ సామాజికవర్గానికి హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని ఆయన నెరవేరుస్తారనే భావన వ్యక్తం అవుతోంది. దాదాపు 99శాతం సాయిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయినట్లేననే అభిప్రాయాలు వివిధ వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది. అయితే ప్రస్తుత సిఎస్ విజయానంద్కు మరో ఆరు నెలలు పొడిగింపు వస్తుందని ఆయనను సమర్థించే వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.వాస్తవానికి విజయానంద్ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇష్టమైన వాడే. విద్యుత్రంగంలో అపారనుభవం ఉన్న ఆయనంటే ఎందుకో చంద్రబాబుకు చాలా మక్కువ. ఇప్పుడా మక్కువతోనే..ఆయనకు మరో ఆరు నెలలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పొడిగింపు ఇస్తారనే ప్రచారం ఉంది. అయితే..దాదాపు ఆయనకు పొడిగింపులేనట్లేనని, నూతన సిఎస్గా సాయిప్రసాద్ ఎంపిక కావడం లాంఛనమనే అభిప్రాయాలు ఉన్నాయి. అయితే..ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్కు సర్వీసు పొడిగింపులేకపోయినా..ఆయనను విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగిస్తారంటున్నారు. ఇప్పుడు ఆయన ప్రభుత్వ కార్యదర్శి పదవితో పాటు విద్యుత్శాఖ కార్యదర్శిగా ఉన్నారు.



# క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

**రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు**

హైదరాబాద్: దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో

ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్‌కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

**అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది**

**తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్**

**ఇప్పడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది**

**ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు**



ఖమ్మం: రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో

మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. రేపు (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరపున పోరాడుతామని

స్పష్టం చేవారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



**ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం**

**ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం**

మారేడుమిల్లి: మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకు

అనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు–మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీఆర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ

వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు

దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !



ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగించాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

**హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి**

**డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు**

రంపచోడవరం: అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6–7 గంటల

మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.


మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷–కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

**ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి**

**లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా**

**వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు**



వరంగల్:పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు.

# గడువు పెంచిన 3 స్కీమ్స్ ఇవే..



పలు పథకాలకు డిసెంబర్ 31తో గడువు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, కొన్ని స్కీమ్స్, కొత్త రూల్స్ సంబంధించి డిసెంబర్ గడువు పొడిగించారు. మరి ఆ ముఖ్యమైన అంశాలు ఏంటి అనేది ఇప్పుడే తెలుసుకోండి. లేదంటే నష్టపోవాల్సి వస్తుంది. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే అమృత్ కలశ్ స్కీమ్ ఉంది. ఆర్థిక అంశాలను ప్రభావితం చేసే కొన్ని స్కీమ్స్, కొత్త నిబంధనల అమలుకు సంబంధించి డిసెంబర్ 31, 2023 తో డెడ్‌లైన్ ఉన్న సంగతి తెలిసిందే. అందాలో కొన్నింటి గడువు తీరిపోగా.. మరికొన్నింటి గడువును పొడింగించారు. ఈ గడువు పెంపు అంశం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ స్కీమ్ డెడ్ లైన్ ముగిసింది కదా అని వాటి ప్రయోజనాల్ని అందుకోలేక పోయే ప్రమాదం ఉంది. మరి ఈ డిసెంబర్ 31 తో ముగియాల్సిన గడువును పొడిగించిన 3 ముఖ్యమైన పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఎస్‌బీఐ అమృత్ కలశ్ ఎఫ్‌డీ స్కీమ్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గరిష్ట వడ్డీ ఆఫర్ చేస్తూ తీసుకొచ్చిన స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అమృత్ కలశ్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబర్ 31 తో ఈ గడువు ముగియాల్సి ఉండగా దానిని 2024, మార్చి 31 వరకు పెంచింది ఎస్‌బీఐ. 400 రోజుల టెన్యూర్ కలిగిన ఈ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా జనరల్ కస్టమర్లకు 7. 1 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7. 6 శాతంగా ఉంది.

డీమ్యాట్ ఖాతా నామినేషన్ గడువు.. మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు, డీమ్యాట్ ఖాతా ఉన్న వారు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ గడువు డిసెంబర్ 31 వరకే ఉండేది. దానిని పొడిగిస్తూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ గత బుధవారమే ప్రకటన చేసింది. 2024, జూన్ 30 వరకు ఈ గడువును పొడిగించింది. ఈ గడువు వరకు నామినీ యాడ్ చేయవచ్చు. లేదంటే నామినీ యాడ్ చేయాల్సిన అవసరం లేదనే డిక్లరేషన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది.

ఆధార్ కార్డు ఫ్రీ అప్డేట్.. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఉచితంగా ఆన్ లైన్ ద్వారానే మార్చుకోవచ్చు. ఎలాంటి ఫీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ గడువు డిసెంబర్ లోనే ముగియగా.. దానిని మరోసారి పెడిగించింది యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా. మార్చి 14, 2024 వరకు ఇప్పుడు ఆధార్ కార్డులోని వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

# అదరగొట్టిన రూ.7 షేరు.. 1400 శాతం లాభం..



టెక్స్‌టైల్ రంగానికి చెందిన ఓ పెన్నీ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లకు మూడేళ్లలోనే ఏకంగా 1400 శాతం లాభాలు అందించింది. ఇప్పుడు ఒక షేరు ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. తాజాగా తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 27న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలోబోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఒక ఈక్విటీ షేర్ ను కలిగి ఉన్న వారికి అదనంగా మరొక షేరు బోనస్ గా ఇవ్వనుంది. ఈ బోనస్ షేర్ జారీకి సంబంధించిన రికార్డు తేదీని జనవరి 11, 2024 గా కంపెనీ ప్రకటించింది. మరోవైపు ఈ షేర్ గత మూడేళ్ళలో ఏకంగా 1400 శాతం పెరిగింది. మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందించింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడానికి బోర్డు సిఫార్స్ చేసింది. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరో షేర్ బోనస్ గా లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ రికార్డు తేదీని జనవరి 11, 2024 గా వెల్లడించింది. అలాగే ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించి డిసెంబర్ 29, 2023 న వాటాదారుల ఆమోదం పొందిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీ షేర్ అవుట్ లుక్ చూసుకుంటే.. ఈ రోజు జనవరి 1, 2024 రోజ ట్రేడింగ్ సెషన్ లో ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ షేరు సుమారు 4.29 శాతం లాభపడి రూ. 7.30 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 8.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ట ధర రూ. 5.30 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు సుమారు 15 శాతం లాభపడింది. అలాగే గత నెల రోజుల్లో చూసుకుంటే సుమారు 10 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అదే విధంగా గత మూడు నెలల్లో సుమారు 13 శాతం పెరగగా.. గత ఏడాది కాలంలో సుమారు 5 శాతం లాభాన్ని ఇచ్చింది. ఇక గత మూడేళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం పెరిగింది. ఐదు సంవత్సరాలలో 1076 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 320 కోట్లుగా ఉంది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.15 లక్షల పైన ఉంటుంది.

# లోన్ కట్టలేనివారికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

బ్యాంకుల్లో లోన్ తీసుకుని వివిధ కారణాలతో సరైన సమయానికి చెల్లించలేక పోతున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ ఉపశమనం కల్పించింది. కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. మరో మూడు నెలల పాటు సమయం ఇచ్చింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం. బ్యాంకుల్లో హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటి వివిధ రకాల లోన్స్ తీసుకున్నవారికి భారీ ఉపశమనం కల్పించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. వివిధ కారణాలతో సరైన సమయానికి లోన్ తిరిగి చెల్లించలేక డీఫాల్ట్‌గా మారిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. జనవరి 1, 2024 నుంచి ఈ కొత్త రూల్స్ అమలులోకి రావాల్సి ఉన్నప్పటికీ దానిని ఏప్రిల్ 1, 2024 వరకు వాయిదా వేసింది. ఈ గడువు కొత్తగా లోన్ తీసుకునే వారికి వర్తిస్తుంది. అదే ఇప్పటికే బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వారికి మాత్రం కొత్త పెనాల్టీ రూల్స్ అనేవి జూన్ 30, 2024 నుంచి అమలులోకి వస్తాయి. అంటే మరో మూడు నెలల సమయం ఉంటుంది. ఈ మేరకు గత శుక్రవారమే నోటిఫికేషన్ జారీ చేసింది ఆర్‌బీఐ. రుణాలు తీసుకున్నవారు సమయానికి చెల్లించలేక డీపాల్ట్ గా మారినప్పుడు బ్యాంకులు పెనాల్టీ వడ్డీ రేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపు వడ్డీ భారం మరో మూడు నెలల పాటు ఉండదు. 'మరో మూడు నెలల పాటు కొత్త నిబంధనల అమలును వాయిదా వేస్తున్నాం. ఏప్రిల్ 1, 2024 నుంచి తీసుకునే కొత్త లోన్స్ కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాలి. ఇప్పటికే తీసుకున్న లోన్ల విషయంలో.. ఈ కొత్త నిబంధనలు అనే వచ్చే సమీక్షా సమావేశం వరకు వాయిదా వేస్తున్నాం. అయితే, అది జూన్ 30 లోపే ఉంటుంది.'

అని ఆర్‌బీఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది ఆగస్టు 18, 2023 న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలను పెనాల్టీ ఛార్జీలు అంటారు. అయితే, అది వడ్డీ రూపంలో ఉండకూడదు, పెనాల్టీగానే ఉండాలి. పెనాల్టీ ఛార్జీలపైన మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే పెనాల్టీ ఛార్జీలు అనేవి ఒక నిర్దిష్ట లోన్ కేటగిరీలోని వివక్ష చూపకుండా జరిమానా ఛార్జీల పరిమాణం సహేతుకమైనదిగా ఉండాలి. మరోవైపు.. వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.

# అమెరికా, దక్షిణ కొరియాలకు కిమ్ వార్నింగ్



దాదాపు రెండేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. ఇంకో వైపు, గతేడాది అక్టోబరు నుంచి హమాస్ మిలిటెంట్లు–ఇజ్రాయెల్ సేనల మధ్య కూడా భీకర పోరాటం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూడా యుద్ధంపై ప్రకటన చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో మూడో ప్రపంచ యుద్ధం అనివార్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచం తీవ్ర సంక్షోభంతో కొట్టిమిట్టాడుతుండగా.. యుద్ధాల వల్ల మరింత దిగజారిపోతోంది. దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. ఇకపై పొరుగు దేశంతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండబోవని ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దారుణంగా పతనమయ్యాయని, శత్రుదేశాల మాదిరిగా మారాయని కిమ్ వ్యాఖ్యానించినట్టు ఉత్తర కొరియా అధికారిక మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. ముఖ్యంగా అమెరికా రూపంలో వచ్చే ముప్పును పసిగట్టి ఉండాలని సైన్యాలకు ఆయన సూచించారు. ఒకవేళ యుద్ధానికి దిగితే వాటిని నాశనం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సైనిక కమాండర్లతో నిర్వహించిన సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడుతూ.. 'వాస్తవాన్ని గుర్తించి దక్షిణ కొరియాతో మన సంబంధాలపై స్పష్టతనివ్వాల్సిన సమయం వచ్చింది. ఒక వేళ అమెరికా, ద.కొరియాలు యుద్ధానికి ప్రయత్నిస్తే.. మన దగ్గర ఉన్న అణ్వాయుధాలను కూడా వినియోగానికి వెనుకాడబోం. మనల్ని ప్రధాన శత్రువుగా ప్రకటించి.. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవకాశం కోసం చూస్తున్న వారితో ఎటువంటి సంబంధాలు కొనసాగించం' అని స్పష్టం చేశారు. 2024 విధాన ఎజెండాను నిర్ణయించడానికి నిర్వహించిన ఈ సమావేశంలో ఉత్తర కొరియా అధినేత.. అమెరికా వివిధ మార్గాల్లో ముప్పును కలిగిస్తోందరని ఆరోపించారు. సాయుధ పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. అనుకోని సంఘటన సంభవించినప్పుడు అణు బలగాలతో సహా అన్ని భౌతిక మార్గాలను సమీకరించే దక్షిణ కొరియా మొత్తం భూభాగాన్ని అణచివేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సోమవారం మాట్లాడుతూ.. ప్యాంగ్‌యాంగ్ కవ్వింపులను కట్టడి చేయడానికి 2024 మొదటి అర్ధభాగంలో అమెరికాతో కలిసి ఉమ్మడి నిరోధక వ్యవస్థను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇది ఏదైనా ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పును ప్రాథమికంగా అడ్డుకుంటుందని యూన్ తన నూతన సంవత్సర దినోత్సవ ప్రసంగంలో అన్నారు. కాగా, 1953లో సైనిక ఘర్షణ తర్వాత కొరియా ద్వీపకల్పం ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. కానీ, అప్పట్లో యుద్ధ విరమణ ప్రకటన చేయలేదు. దీంతో సాంకేతికంగా రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఎప్పటికైనా విలీనం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. అది నెరవేరడం అసాధ్యంగా మారింది. కిమ్ అధికారం చేపట్టాక.. ఇవి పతాక స్థాయికి చేరాయి. కిమ్ తాజా ప్రకటనతో పునరేకీకరణ అసాధ్యమని తేలిపోయింది. భవిష్యత్తులో దక్షిణ కొరియా శాంతి ప్రతిపాదనలు చేసినా.. ప్యాంగ్‌యాంగ్ వాటిని తిరస్కరించడం ఖాయం. ఇది ఆసియాలో ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది. గత వారం కిమ్ జోంగ్ ఉన్ దేశంలోని ఆయుధ తయారీదారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికాతో ఎలాంటి ఘర్షణ తలెత్తినా.. తట్టుకొనేలా ఆయుధ తయారీని వేగవంతం చేయాలని సూచించినట్టు కేసీఎన్ఏ వెల్లడించింది. అమెరికా కారణంగా కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయని ఆరోపించింది. 2023లో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. దేశ హోదాను రాజ్యాంగంలో అణుశక్తిగా పొందుపరిచింది. అత్యంత అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. అంతకు ముందు 2022లో తనను తాను తిరుగులేని అణుశక్తిగా ప్రకటించుకుంది. తన అణ్వాయుధ కార్యక్రమాన్ని ఎప్పటికీ వదులుకోదని పదేపదే నొక్కిచెప్పిన కిమ్.. పాలనలో తన మనుగడకు అవసరమైనదిగా స్పష్టం చేశారు.



# సునామీ హెచ్చరికలు జారీ

మహా సముద్రంలోని భూకంపాల జోన్‌లో ఉన్న ఇండోనేషియాలో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. ఇది రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతగా నమోదయ్యింది. అయితే, దీనికంటే అతి శక్తివంతమైన భూకంపం జపాన్‌లో చోటుచేసుకుంది. 24 గంటల వ్యవధిలో సంభవించిన ఈ భూకంపం వల్ల జపాన్‌కు సునామీ ముప్పు ఉన్నట్టు నిపుణులు హెచ్చరికలు చేశారు. ముఖ్యమంగా పశ్చిమ తీరంలోని నగరాలకు ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జపాన్‌లో కొత్త ఏడాది మొదటి రోజున భారీ భూకంపం సంభవించింది. ఉత్తర మధ్య జపాన్‌లో రిక్టర్ స్కేల్2పై సోమవారం 7.6 తీవ్రతతో భూకంపం చోటుచేసుకున్నట్టు ఆ దేశ అధికారిక మీడియా ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. భూకంపంతో పశ్చిమ తీరానికి జపాన్ వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీచేసింది. జపాన్ వాతావరణ సంస్థ పశ్చిమ తీర ప్రాంతాలైన ఇషికావా, నీగాటా, టొయామా ప్రిఫెక్చర్లకు సునామీ ముప్పు ఉందని హెచ్చరించింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని నోటోలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తుకు చేరుకుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని వాజిమా నగరం తీరంపై సునామీ ప్రభావం ఇప్పటికే మొదలైందని, అలలు ఒక మీటరుకు పైగా ఎగిసిపడుతున్నాయని ఎన్‌హెచ్‌కే నివేదించింది. భూకంపం తర్వాత హొకురికు అణు విద్యుత్ కేంద్రంలో భద్రత, సమగ్రతను నిర్ధారించడానికి అధికారులు తనిఖీలను నిర్వహిస్తోంది. కాగా, 2011 మార్చిలో సంభవించిన భూకంపం కారణంగా పుకిషిమా దైచీలోని అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించింది. రియాక్టర్లు వేడెక్కి అణుధార్మికత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్లాంట్‌ను అతికష్టంతో మూసివేయాల్సి వచ్చింది. కాగా, తాజా భూకంప వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇంకా ఎటువంటి నివేదికలు అందలేదు. భూకంప కేంద్రం సహా మిగతా వివరాలపై అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు, ఇండోనేషియాలో భూకంపం సంభవించిన 24 గంటల్లోనే ఈ భూకంపం చోటుచేసుకుంది. ఆదివారం ఇండోనేషియా పపువా ప్రావిన్సుల రాజధాని జయపురాలోని ఉప జిల్లా అబేపురాకు ఈశాన్యంగా 162 కిలోమీటర్ల దూరంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రరో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి సునామీ ప్రమాదం లేదని ఇండోనేషియాలోని వాతావరణ కేంద్రం జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపింది. కానీ, భూకంపం భూమిలో కేంద్రీకృతమై ఉన్నందున మరోసారి భూకంపం సంభవించే అవకాశం ఉందని జియోఫిజికల్ ఏజెన్సీ హెచ్చరికలు చేసింది. హెచ్చరించినట్టుగానే మర్నాడు జపాన్‌లో భూకంపం సంభవించింది. ఈ భూకంప సంఘటన మార్చి 11, 2011న ఈశాన్య జపాన్‌ను తాకిన వినాశకరమైన భూకంపం.. సునామీని గుర్తుచేస్తుంది. ఫుకుషిమాలో విస్తృతమైన విధ్వంసం, అణు విధ్వంసానికి దారితీసింది. ఆ విపత్తు చేదు జ్ఞాపకం ఇప్పటికీ చాలా మంది కళ్లముందు మెదలాడుతోంది. తక్షణ ప్రతిస్పందన ఆవశ్యకతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తుంది. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే.. నివాసితులు అధికారిక మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు జారీ చేసిన ఏవైనా భద్రతా సూచనలకు కట్టుబడి ఉండాలని సూచించారు

# హౌతీ రెబల్స్‌కు ఎదురుదెబ్బ..



గాజాపై ఇజ్రాయేల్ సైన్యం దాడులను కొనసాగిస్తుండటంతో హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. ఇరాన్ సరిహద్దులు, ఎర్ర సముద్రంలో రెచ్చిపోతున్నారు. ఇజ్రాయేల్‌కు చెందిన నౌకలు, ఆ దేశానికి మద్దతుగా నిలిచిన వారి ఓడలను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా, రెండు రోజుల కిందట డెన్మార్ నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నౌకకు ఎటువంటి నష్టం జరగలేదు. కానీ, మళ్లీ ఆదివారం తెల్లవారుజామున నౌక హైజాక్‌కు ప్రయత్నించి విఫలమైనట్టు అధికారులు తెలిపారు.

గత కొద్ది రోజులుగా ఎర్రసముద్రంలో రవాణా నౌకలపై దాడులకు పాల్పడుతోన్న హౌతీ రెబల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా నౌకాదళం జరిపిన హెలికాప్టర్ల దాడిలో 10 మంది హౌతీలు హతమయ్యారు. డెన్మార్క్ షిప్పింగ్ కార్పొరేషన్ మెర్స్ హంగ్‌జౌ వాణిజ్య నౌకను ఆదివారం హౌతీ రెబల్స్ హైజాక్ చేయడానికి ప్రయత్నించి, లో నాలుగు బోట్లలో దానికి సమీపంగా చేరుకున్నారు. ఈ క్రమంలో నౌక సిబ్బంది పంపిన సందేశాలతో అప్రమత్తమైన అమెరికా నేవీ.. హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. బోట్లపై కాల్పులు జరిపి మూడింటిని ముంచేశారు. నాలుగోది అక్కడ నుంచి తప్పించుకొని వెళ్లిపోయింది.

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో 10 మంది హౌతీలు హతమయ్యారు. కాగా, ఈ సంఘటన తర్వాత ఓ ప్రకటన విడుదల చేసిన మెర్స్ సంస్థ.. ఎర్ర సముద్రంలో 48 గంటల పాటు తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, శనివారం కూడా మెర్స్ రవాణా నౌకపై హౌతీలు క్షిపణులను ప్రయో గించారని.. వాటిని తాము తిప్పికొట్టామని, మళ్లీ ఆదివారం చిన్న బోట్లతో దాడికి ప్రయత్నించారని అమెరికా వెల్లడించింది. కాగా, ఈ ఘటనపై హౌతీ రెబల్స్ గ్రూప్ తీవ్రంగా స్పందించింది. ఎర్రసముద్రంలో అమెరికా సహా ఏ దేశం జోక్యం చేసుకున్నా పరిణామాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించింది. నౌక సిబ్బంది హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో తమ బృందం దాడికి పాల్పడిందని హౌతీల ప్రతినిధి తెలిపారు. తమ పడవలపై అమెరికా దళాలు ఎర్ర సముద్రంలో దాడి చేయడంతో 10 మంది చనిపోయారని ఆయన చెప్పారు. మరోవైపు, గాజాపై ఇజ్రాయేల్ దాడుల పరంపర కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో 100 మంది మృతి చెందారని, 286 మంది గాయాలయ్యాయని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గాజాపై తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. గతేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన మారణహోమానికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ దాదాపు 3 నెలల నుంచి భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో సుమారు 22 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. గత నవంబరు నుంచి ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డుతున్నారు. దీంతో ప్రధాన షిప్పింగ్ కంపెనీలను సూయజ్ కెనాల్ ద్వారా కాకుండా ఆఫ్రికా కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ సుదీర్ఘమైన, ఖరీదైన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఎర్ర సముద్రం సూయజ్ కెనాల్‌ను ఉపయోగించే నౌకలకు ప్రవేశ స్థానం. ఇది ప్రపంచ వాణిజ్యంలో 12%ని నిర్వహిస్తుంది. ఆసియా, ఐరోపా మధ్య వస్తువుల తరలింపుకు ముఖ్యమైనది.



# తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసతఃనీనిని।ఃబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను




# డిసెబర్ 25న దండోరా

విలక్షణ నటులు శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'దండోరా' . రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఉదయం ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే ఫక్తు తెలంగాణ మాండలికంలో వ్యంగ్యంగా తెరకెక్కించిన చిత్రంగా తెలుస్తోండగా, ముఖ్యంగా నాలుగు పుస్తకాలు చదివి లోకమంతా తెలిసినోడి లెక్క మాట్లాడకు... నీకు తెలియని లోకం ఇంకోటి ఉంది అంటూ సాగే డైలాగులు, సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మీరూ ఓ లుక్కేయండి. గతంలో నేషనల్ అవార్డ్ దక్కించుకున్న చిత్రం 'కలర్ ఫోటో',ఆపై నవ్వులు పూయించిన 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ 'దండోరా' చిత్రాన్ని నిర్మించారు.



## గోవాలో 20న అంతర్జాతీయ
# చలనచిత్రోత్సవం

ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం

ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.



# వచ్చే ఏడాది పెళ్ళి పీటలు ఎక్కబోతున్నా

తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడిమెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.
'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.


# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రమేశ్ బాబు తనయుడు



ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అజయ్ భూపతి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, సినిమా నుంచి మరో ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. కొద్ది రోజులుగా ఆమె నటిస్తుందంటూ ప్రచారం జరుగుతుండగా, సోమవారం విడుదలైన పోస్టర్‌తో దీనికి అధికారిక క్లారిటీ వచ్చింది. 'ఒః4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. బాలీవుడ్‌లో రషా అరంగేట్రం చేసియగా, అప్పుడు 'ఆజాద్' సినిమాలో ఒకే ఒక్క స్పెషల్ సాంగ్‌తోనే ఆమె ఓవర్‌నైట్ స్టార్ అయింది. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్‌మెంట్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. జయకృష్ణ ఘట్టమనేనిని న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. తిరుపతి ? చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ కూడా ఈ విషయాన్నే స్పష్టం చేసింది. ఈ చిత్రం తెలుగు సినిమాల్లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేసేలా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.



# శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్




అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




## పుష్పను పోలిన మలయాళీ
# మూవీ విలాయత్ బుద్ధ

దీంతో సంబంధం లేదన్న పృధ్వీరజ్ సుకుమారన్‌పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి.
తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,